## బాబు బయటికి రావాలని జలదీక్ష



కడప వైద్యవిభాగం, అక్టోబరు 29, ప్రభాతవార్త

జలదీక్షలో మాజీ టీడీపీ నియోజకవర్గ వి.ఎస్.అమీర్‌బాబు తెదేపా సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మారెడ్డి, మన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగర శివారులోని వాటర్ గండి శివాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం పెన్నానదిలో జలదీక్ష చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టు అయి 50 రోజులు అయినప్పటికీ ఎటువంటి ఆధారాలు చూప కుండా లోపల ఉంచడం దుర్మార్గమన్నారు. మా నాయకుడు కడిగిన ముత్యంలా బయటకు వచ్చి ఏపీ లోని ఐదు కోట్ల జనాభా కష్టాలు తీర్చాలని తద్వారా ప్రజలకు డబ్బు ఎరచూపి రావాలని మళ్లీ అధికారం లోకి రావాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 30 అక్టోబర్ 2023

## నల్ల బ్యాడ్జీలు ధరించి ఆర్టీసీ ఉద్యోగుల నిరసన



రాయచోటి, అక్టోబరు 29, ప్రభాతవార్త:

కావలిలో ఆర్టీసీ డ్రైవర్లపై దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాయచోటి ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ ఉద్యోగులు ఆదివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నిందితులపై పోలీసులు నిష్పక్షపాతంగా రాజకీయాలకు అతీతంగా కేసు నమోదు చేయాలని ఉద్యోగులు కోరారు. డిపో ఎదుట నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు గోపాల్ ఎస్వీ బాబు, ఎంప్లాయిస్ యూనియన్ నుంచి ఈకే రెడ్డి, వైఎస్ఆర్ ఎన్ఎంయూ నుంచి వి.ఆర్.మోహన్, జేఏసీలుగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు పాల్గొన్నారు.

# దయనీయ స్థితిలో రైతు బజార్






### - మౌళిక వసతులు లేక వ్యాపారుల అవస్థలు
### - అందుబాటులో ఓకే ఓక్కడు అటెండర్

మదనపల్లె, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

బహిరంగ మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడే ప్రజలకు కూరగాయల ధరల విషయంలో కాస్త ఉపశమనం కలిగించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు బజార్లను ఏర్పాటు చేసింది. రైతు బజార్ల ద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతున్నప్పటికీ రైతుబజార్లలో మౌళిక వసతులు లేక వ్యాపారులు కొనుగోలు దారులు అవస్థలు పడాల్సి వస్తొంది. ఈ రైతు బజారుకు ఎప్పుడు వెళ్ళినా ఒక్క అటెండర్ తప్పా ఎవరూ కనపడరు. రైతుబజార్‌కు మున్సిపాలిటి స్థలాన్ని ఇచ్చారు. మార్కెటింగ్‌శాఖ అధికారులు రైతు బజార్లను ఏర్పాటు చేసి సిబ్బందిని, వ్యాపారులను నియమించి పర్యవేక్షించాల్సి ఉంది. రైబు బజార్ల పూర్తి స్థాయి పర్యవేక్షణ వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ అధికారులదే. మున్సిపాలిటి ప్రథమశ్రేణి స్థాయి గల మదనపల్లె పట్టణంలో 35వార్డులు ఉన్నాయి. వీటికి గానూ పట్టణంలో ఒక్క రైతు బజారును సంతగేటు వద్ద ఏర్పాటు చేశారు. అన్ని వార్డుల ప్రజానీకానికి ఒకే ఒక్క రైతు బజారు కావడం, అది కూడా సౌకర్యాలు అరకొరగా ఉన్న అక్కడ ఒక్క రైతుకూడా కూరగాయలు అమ్మలేకపోతున్నారు. రైతులు కూరగాయాలు తీసుకొని అమ్మడానికి వెళ్ళినా కొనుగోలుదారుల ఒక్కరూ వెళ్ళడం లేదన్న భావనతో రైతులు ఎవ్వరూ రైతుబజార్‌ను వినియోగించడం లేదు. అందులోని వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ అధికారులు పట్టించుకోకపోవడం తోనే ఖాళీగా దర్శనమిస్తున్నాయంటూ పలు వార్డు ప్రజలు తెలుపుతున్నారు. ఉన్న రైతుబజారులో వర్షం వస్తే షెడ్డులు ఏర్పాటు చేశారు. కాని రైతులకుకావాల్సిన ఇతర సౌకర్యాలు కల్పనలో అధికారులు విఫలం అయ్యారు. మదనపల్లె రూరల్ గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులు తీసుకువచ్చే కూరగాయాలు పక్కనేఉన్న వారపుసంతలో అమ్మివేస్తారే కాని రైతుబజార్‌లో ఎవరూ ఉంచకపోవడం విశేషం.

**రైతుబజార్‌లో ఉండాల్సిన వసతులు :**

రైతులకు అవసరార్థం టాయిలెట్స్, వాటర్, టి దుకాణం, భోజన విరామానికి గధి, వీటితోకూడిన పక్కా భవనం, ఎస్టేట్ అధికారి కార్యాలయం తప్పని సరిగా ఉండాలి.

**వసతుల లేమి...**

పట్టణంలోని చలపతిరావుకాలనీలో రైతుబజార్‌ను ఏర్పాటు చేశారు. అయితే రైతులకు కావాల్సిన షెడ్లు నిర్మించారు. షెడ్లల్లో రైతులెవ్వరూ వినియోగించకపోవడంతో భిక్షగాళ్ళు, శునకాలు నిద్రిస్తుంటాయి. దీనికితోడు వేసిన షెడ్లు కూడా తుప్పుపట్టి రంధ్రాలు ఏర్పడ్డాయి వర్షంపడితే ఉరుస్తుండడంతో రైతులు ఎవరూ వెళ్లడం లేదు. వ్యాపారులకు అవసరమగు మౌళిక వసతులు లేవు. వర్షం వస్తే ఆ ప్రాంతంలో నీటిలో నిలబడి, బురదలో ఉండి కూరగాయాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఆ నీటిలో కూరగాయాలు తేలియాడుతూ ఉంటాయి. అయితే దీనిని ఏ అధికారి పట్టించుకొంటారో...ఏ ప్రజాప్రతినిధి పట్టించుకొంటారో వేచి చూడాలి.

# అటకెక్కిన డయాలసిస్ కేంద్రం



బద్వేలు, అక్టోబర్ 27 ప్రభాతవార్త

### అవస్థలు పడుతున్న రోగులు
### భవనం పూర్తి అయినా ఇంతవరకు రాని సామాగ్రి
### పట్టించుకోని ప్రజాప్రతినిధులు
### అలసత్వం వహిస్తున్న అధికారులు

బద్వేలులో డయాలసిస్ కేంద్రం అందుబాటులోకి రాకపోవడంతో రోగులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే దూర ప్రాంతాలకు రోగులు వెళ్లి డయాలసిస్ చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ప్రైవేటు సంస్థల ద్వారా డయాలస్ీస కేంద్రం ఏర్పాటు చేసి వాటిలో సామాగ్రి ఏర్పాటుకు ప్రైవేటు సంస్థల ఒప్పందంతో పూర్తిచేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్ణయించుకున్నప్పటికీ ఇంతవరకు పట్టించుకోకపోవడంతో రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు నెలల క్రితమే బద్వేలు ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి డయాలసిస్ కేంద్రం త్వరలో పూర్తి అవుతుందని చెప్పారని, ఇంతవరకు పూర్తి కాకపోవడంతో రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బద్వేలు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో వందలాదిమంది డయాలసిస్ రోగులు కడప, నెల్లూరు, తిరుపతి , హైదరాబాదుకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. అలాగే మధ్యతరగతి కుటుంబాల రోగులు డయాలసిస్ చేయించుకునేందుకు లక్షలు అప్పులు చేసి రోగాలు నయం చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ప్రభుత్వం మాత్రం ప్రజలకు అందుబాటులో వైద్యం ఉంటుందని ఒకపక్క చెబుతున్నప్పటికీ బద్వేలు సరైన వైద్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతానికి డయాలసిస్ కేంద్రం ఎంతో ప్రధానమైనదని తెలిసి కూడా ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చూపడంపై ప్రజలు మండిపడుతున్నారు. డయాలసిస్ రోగులు పడే ఇబ్బందులను అధికారులు పట్టించుకోవడం లేదని లేకపోతే భవనం పూర్తి అయ్యి నెలలు గడుస్తున్నా వాటిలో సామాగ్రి ఏర్పాటు చేయడంలో ఇంత నిర్లక్ష్యం వహిస్తారా అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వైద్యం కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని ఒకపక్క చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం వైద్యంపై నిర్లక్ష్యం చూపుతున్నట్లు కనపడుతోంది. ప్రజాప్రతినిధులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప ఖచ్చితంగా ప్రజా ఆరోగ్యంపై దృష్టిపెట్టి ప్రజలకు ఆరోగ్యాన్ని కల్పిస్తామనే ఆలోచనపై దృష్టి పెట్టడం లేదన్నారు. ఒక్కపక్క ఎమ్మెల్యే, మరో పక్క ఎమ్మెల్సీ ఎప్పటికప్పడు పరిశీలిస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. సంవత్సరాలు గడుస్తున్నా డయాలసిస్ కేంద్రం అందుబాటులోకి రావడం లేదంటే ఎన్ని సంవత్సరాలకు అందుబాటులోకి వస్తుందని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన పథకంలో కూడా బద్వేలుకు వైద్యంపై మోక్షం రాలేదంటే ఇంతటి పరిస్థితి ఎక్కడ ఉండదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి బీపీలు, షుగర్‌లు చూడడం కన్నా ప్రజలకు అవసరమైన పెద్దపనిచేస్తే అది భవిష్యత్తులో నిలిచిపోయేలా ఉండాలే తప్ప తూతూ మంత్రంగా వ్యవహరిస్తే మాత్రం ఎటూ పనికి రాకుండా పోతుందని డయాలసిస్ రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబుపై జైల్లో కుట్ర జరుగుతోంది

## మాజీ శాసనసభ్యులు ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి, అక్టోబరు 29, ప్రభాతవార్త

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం భద్రతపై రాజమండ్రి జైల్లో పెద్ద కుట్ర జరుగుతోందని టీడీపీ ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. రాయచోటి పట్టణం హరినాథ వీధి, వవీరభద్ర దేవాలయం వెనక వైపు 29వ వార్డులో ఆదివారం సాయంత్రం బాబుతో మేము బవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్యం భద్రతపై తెలుగు జాతి ఆందోళనలో ఉందని తెలిపారు. జైలు అధికారులు చంద్రబాబు ఆరోగ్యంపై సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆరోగ్యంపై తప్పుడు నివేదిక అందిస్తున్నారని ఆయన మండి పడ్డారు. త్రిభురమైన నేరాలు చేసినటువంటి నేరస్థులు చాలా మంది రాజమండ్రి జైల్లోనే ఉన్నారన్న ఆయన చంద్రబాబునాయుడు చనిపోతారని వైసీపీ ఎంపీలు బాహాటంగా చెబుతున్నారని మండిపడ్డారు. జైలుపై డ్రోన్ ఎగరవేసిన వారు ఎవరో ఇప్పటి వరకు గుర్తించలేదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ పెద్ద రాస్తా ఉందని ఆరోపించారు. దీంతో పాటు ఒక ఖైదీ బటన్ కెమెరా తో జైల్లోకి రావడం జైలు అధికారుల భద్రత వైఫల్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, టీడీపీ పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ, వక్ఫ్ బోర్డు మాజీ సభ్యులు అమీర్, జాన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ ఎస్.కె.హుసేన్, రామకృష్ణ గౌడ్, హుసేన్, సుభహాన్, మంజూర్, అట్టావుల్లా, జావీద్, మాసాపేట శివారెడ్డి, వలీ, చాన్‌బాషా, మహబూబ్ వలీ, సాయి, హుసేన్, అమావాస్య రెడ్డయ్య, మంజూరు కొట్టే చలపతి రషీద్, సర్దార్ అలీ ఖాన్, గ్రందే గంగాదర్, కిరణ్, ఇలియాజ్, హాజీ, మన్సూరు ఫారూక్, శివారెడ్డి, రెహమాన్, ఇస్మాయిల్, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.



# జగనాసురుడికి కళ్లు తెరిపిద్దాం

### జిల్లాలోని పలుచోట్ల టిడిపి ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన



బద్వేలులో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు



వేంపల్లిలో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

**వేంపల్లె/ బద్వేలు అర్బన్ / అట్లూరు**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వేంపల్లెలోని షబ్బీర్ కార్యాలయం నందు కళ్లకు గంతలు కట్టుకుని నిజం గెలవాలి.. జగనాసురుడికి కళ్లు తెరిపిద్దాం అనే నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్ఎండి షబ్బీర్ మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేసి నేటికి 51రోజులు గడిచినా బెయిలు రాకపోవడం ఆశ్చర్యకరం అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రజలే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో గోటూరు నాగ భూషణం, పి.వి.రమణ, తిప్పారెడ్డి, పూల అల్లాబకాష్, కాటా రామయ్య, మహబూబ్ షరీఫ్, హబీబ్, లాడెన్, యుగంధర్, వేణుగోపాల్‌రెడ్డి, జిలాన్, చిన్న, ఆచారి, పక్కీరప్ప, మహబూబ్‌బాషా, మహబూబ్, పాల్గొన్నారు.

**బద్వేలు అర్బన్ :** టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిర సిస్తూ ఆదివారం టీడీపీ నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని కళ్లు తెరిపిస్తామ్ కార్యక్రమంలో భాగంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన క్యాదర్శి కనమర్లపూటి శ్రీరామచంద్ర వరప్రసాద్ మాట్లా డుతూ చంద్రబాబు అరెస్టు బాధాకరమని, ఇందుకు వైసీపీ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ గెలుపు తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మస్తాన్ బాబు, నాగరాజపల్లి ప్రసాద్, మస్తాన్ బాబు, ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, పసుపులేటి రమణయ్య, దస జయరాం, రవీంద్ర, పెనుమాదుల వెంకటేశ్వర్లు, కొప్పర్తి రాధయ్య , పెద్దపోతు రమేష్‌నాయుడు, బచ్చు సుధాకర్ తమ్మిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

**అట్లూరు :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నాయకులు రితీష్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి వద్ద టిడిపి కార్యకర్తలు నాయకులు కళ్ళకు గంతలు కట్టు కొని న్యాయం గెలవాలి అని తన నిరసనను తెలియజేశారు. నిరసన కార్య క్రమం టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు సుధా నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు రిషికేశవ పాల్గొన్నారు



అట్లూరులో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

# ఐక్యత పరుగు పోటీలకు విశేష ఆదరణ

## దేశంలోని వివిధ రాష్ట్రాల క్రీడాకారులతో పాటు కెన్యా దేశస్థులు





ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

జాతీయ ఐక్యతాదినోత్సవం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఐరన్ మ్యాన్ రన్ ఫర్ యూనిటీ సందర్భంగా ఆదివారం రాయల్ కౌంటీ బైపాస్ వద్ద సేవాంష్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొద్దుటూరు హాఫ్ మారథాన్-2023 విజయవంతమైంది. ఈ హాఫ్ మారథాన్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, కేరళ, కర్నాటక ప్రాంతాల క్రీడాకారులతో పాటు కెన్యా దేశానికి చెందిన అథ్లెట్లు, క్రీడాకారులు 2800 మంది ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభతో అందరిని ఆకట్టుకున్నారు. మారథాన్ నిర్వాహక కమిటీ చైర్మన్, ఐఆర్ఎస్ అధికారి ఉండేల రామనాథరెడ్డి మాట్లాడుతూ పెద్ద పెద్ద పట్టణాల్లో మాత్రమే నిర్వహించే హాఫ్ మారథాన్‌ను ప్రొద్దుటూరు పట్టణంలో రెండవ సారి విజయవంతంగా నిర్వహించామన్నారు.క్రీడాకారుల్లో పోటీతత్వాన్ని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, ప్రజల్లో ఆరోగ్యం పట్ల శ్రద్దను పెంచేందుకు, పట్టణ, గ్రామీణ క్రీడాకారుల్లో దాగున్న ప్రతిభను వెలికి తీసేందుకు మారథాన్ జరిపామన్నారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో నిర్వహించిన హాఫ్ మారథాన్ పరుగు పోటీలల్లో తల్లిదండ్రులు, పలు పాఠశాల యాజమాన్యాలు తమ పిల్లలను ఉత్సాహంగా ఈ మారథాన్‌ను తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అని ప్రతి ఒక్కరూ క్రీడా నైపుణ్యం, స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. గతేడాది నిర్వహించిన మారథాన్‌లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని మారథాన్‌ను విజయవంతం చేశారన్నారు. ఈ ఏడాది ప్రొద్దుటూరు ఖ్యాతిని ఇనుమడింప చేసేలా పట్టణంతో పాటు దేశంలోని పలు ప్రాంతాల క్రీడాకారులతో పాటు విశేషంగా కెన్యాకు చెందిన అథ్లెట్లు పాల్గొనడం ఆనందదాయకమన్నారు.సేవాంష్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాల్గొన్న క్రీడాకారులందరికి టీ షర్ట్ అందించి నిర్ణీత దూరాన్ని పూర్తిచేసిన క్రీడాకారులందరికి మెడల్స్, సర్టిఫికేట్లను అందించారు. విజేతలకు ఐఆర్ఎస్ రామనాథరెడ్డి, ఆయన సతీమణి యోగిత నగదు బహుమతులు అందచేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లేల లింగారెడ్డి, ఎస్ఆర్ఐటి కళాశాల వైస్ ప్రెసిడెంట్ బసిరెడ్డి వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, డాక్టర్ కల్లూరు ప్రసాదరెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డితో పాటు పలు పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ పోటీలను సేవాంష్ ట్రస్ట్ అధ్యక్షురాలు లక్ష్మీకాంతమ్మ, కోశాధికారి వద్ది మురళీ, వ్యాయామ ఉపాధ్యాయులు నడిగడ్డ సుధాకర్, కోనేటి సుధాకరరెడ్డి,బసిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, అహమర్ భాష, జిల్లా అథ్లెటిక్ సంఘంతో పాటు పలు కళాశాలల ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విద్యార్థులు, అధ్యాపకులు పర్యవేక్షించారు. పాల్గొన్న క్రీడాకారుకు ఉచిత, వసతి, అల్పాహారం, భోజనం ఏర్పాటు చేశారు.

# తుస్సుమన్న వైకాపా బస్సుయాత్ర

## కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి



కడప వైద్యవిభాగం, అక్టోబరు 29, ప్రభాతవార్త

వైకాపా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర తుస్సు మందని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం కడపలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయం ఇందిరా భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైకాపా సామాజిక బస్సు యాత్రను ప్రజల నుంచి స్పందన లేదని తులసిరెడ్డి అన్నారు. వైకాపా సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహిం చడం హాస్యాస్పదమ్నారు. వంద ఎలుకలను తిన్న పిల్లి కాశీయాత్ర చేసినట్లుందని ఎద్దేవా చేశారు. అమరావతికి చెందిన ఎస్సీ రైతుల చేతులకు బేడీలు వేసి ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద వైకాపా ప్రభుత్వం కేసులు పెట్టిందని గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు చూసి విసిగి వేశారని వారిని నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. కరెంటు ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, పెట్రోలు, డీజిల్ ధరలు, నిత్యావసర ధరలు పెంచడం ద్వారా జగన్ ప్రభుత్వం బలహీన వర్గాల మీద మోపలేని ఆర్థిక భారం మోపిందన్నారు. సామాజిక సాధికారత గురించి మాట్లాడే నైతిక హక్కు ఒక్క కాంగ్రెస్‌కే ఉందన్నారు. బీజేపీ టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు ఆవిర్భవించకముందే ఎస్సీ, ఎస్టీలకు ఎరాజకీయాల్లో, విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషనఞ్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతున్నారు.

**తులసిరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక**

కడప లోహియా నగర్‌కు చెందిన నాగరాణి, సురేష్‌బాబు, సుమంత్, విజయ్మ, రమణమ్మ, రమాదేవి, ఓబులాపురం గుర్రప్ప, గుర్రమ్మ, కుమార్, లక్ష్మి, వెంకటసుబ్బమ్మ, రూతమ్మ, ప్రసాద్, అంజలి, జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో తులసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

**సత్తార్‌కు తులసిరెడ్డి పరామర్శ**

కడప తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్‌ను ఆదివారం తులసిరెడ్డి పరామర్శించారు. మీడియా సమావేశంలో ఏపీసీసీ ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, చార్లెస్, పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి, పుల్లయ్య, ఆరీఫుల్లా, శివ, సూర్యుడు, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, వినయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


అడా ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 2కోట్లు నిధులు 2లో



టిడిపి కార్యకర్తలు తలనీలాలు సమర్పించి నిరసన 2లో

## అడా ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 2కోట్లు నిధులు

### రూ. కోటితో కోటవీధిలో పార్కు ఏర్పాటు
### మున్సిపాలిటీ అభివృద్ధికి మరో రూ. కోటి నిధులు



బద్వేలు, అక్టోబర్ 28 ప్రభాతవార్త

బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధికోసం అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో 2 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు నేడు జరిగిన మున్సిపల్ సమావేశంలో అడా చైర్మన్ సింగసాని గురుమోహన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాఇటీ అభివద్ధికి అడా ద్వారా రూ.2కోట్లు నిధులు ఇచ్చేందుకు గతంలోనే అంగీకరించడం జరిగిం దన్నారు. ప్రస్తుతం కోటవీధిలో పాత ప్రభుత్వ ఆసుపత్రి చదువను చేయడం ద్వారా 4 ఎకరాలు స్థలం వినియోగంలోకి వచ్చిందని వీటిలో కోటి రూపాయ లతో పార్కుకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులు కూడా అడా ద్వారా కేటాయిస్తామని త్వరలో పార్కు ఏర్పాటుపై దృషి పెడతామన్నారు. మరో కోటి రూపాయలు మున్సిపల్ అభివద్ధికి ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివద్ధికోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.130 కోట్ల నిధులు విడుదల చేసిన విషయం తెలిసిందేనని, అడా ద్వారా కూడా నిధులు కేటాయించి అభివృద్ధికి పాటుపడేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.2 కోట్లు నిధులు కేటాయించడం అభినంద నీయమని గురుమోహన్‌ను చైర్మన్ అభినందించారు. ఇప్పటికే మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వాటికి తోడు అడా ద్వారా కూడా నిధులు కేటాయింపు జరగడం శుభపరిణామమన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.2కోట్లు అడా చైర్మన్ సింగసాని గురుమోహన్ కేటాయించడం అబినంద నీయమన్నారు.

## ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర జయప్రదం చేయాలి

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త



ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర జయప్రదం చేయాలని సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా రక్షణ భేరి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం పార్టీ మూడు చోట్ల నుంచి బస్సు యాత్రలు రాయలసీమలో కర్నూలు జిల్లా నుంచి ప్రారంభమై ఈనెల 31న 6 గంటలకు మైదుకూరు చేరుకొని అక్కడ రాయల్ సర్కిల్‌లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. బీజేపీ ప్రతిపక్షంలో ఉండి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఐదు సంవత్సరాలు కాదు 10 సంవత్సరాలు ఇవ్వాలని పార్లమెంటులో మైకులు విరగొట్టి గందరగోళం చేసిన బబీజేపీ నేడు రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని దీనిని చూస్తూ రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం మద్దతు తెలుపుతూ ఉందని ఓట్లు వేసి అధికారం కల్పిస్తే కడప జిల్లా స్టీలు ప్లాంటును గంగలో కలిపారన్నారు. ప్రత్యేక హోదాను నడియేటిలో ముంచారని విమర్శించారు. ప్రజలను మభ్యపెడుతూ ప్రజల వద్దకు వస్తున్నారు. ఇటువంటి రాష్ట్రానికి ద్రోహం చేసిన వారిని తరిమికొట్టాలని ఈ బస్సు యాత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు రమేష్, శాఖ సభ్యులు గౌస్ పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయండి



కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 29, ప్రభాతవార్త

విశాఖ ఉక్కుపై ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కడపలో ఉన్న పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ నవంబరు 8వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కేజీ టు పీజీ విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలని ఆర్ఎస్‌యూ నాయకులు కోరారు. స్థానిక గీతాంజలి కాలేజీలో రెవల్యూషనరీ విద్యార్థి సంఘం (ఆర్ఎస్‌యూ) కడప జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్ విడుదల చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడింది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అని ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దుర్మార్గం అని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విజయవాడ కేంద్రంగా చేస్తున్న పోరాటం నవంబరు 8 నాటికి వెయ్యి రోజులకు చేరుకున్న సందర్భంగా అన్ని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వ ర్యంలో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కేజీ టు పీజీ విద్యా సంస్థల బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కూడా ఆర్ఎస్‌యూ నాయకత్వం బంద్‌లో పాల్గొంటుందని తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు హరి, ప్రమోద్, కిరణ్, కల్యాణ్, సింహాద్రి, మహేష్, తేజ, రాజశేఖర్‌రెడ్డి, సందీప్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మసీదు స్థలం విషయంలో దూషణలకు పాల్పడవద్దు

### – డీఎస్పీ ఎస్ఎండీ షరీఫ్ హెచ్చరిక

కడప క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త

నగరంలోని యాకూబ్ సాహెబ్ మసీదు స్థలం విషయంలో వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని వర్గాలు చేసి ప్రజా శాంతికి భంగం కలిగేలా వ్యవహరిస్తున్న వారిని గుర్తించామని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కడప డీఎస్పీ ఎస్ఎండీ షరీఫ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రజలు ఎవరైనా తమ విజ్ఞప్తులను రాజకీయ నాయకులు, జిల్లా అధికారులకు ఇవ్వవచ్చుని ఏ పని చేసినా చట్ట బద్ధంగా చేయాలని సూచించారు. వ్యక్తిగత దూషణలకు పాల్పడడం మంచిది కాదన్నారు. ప్రజలకు వాళ్ల వాళ్ల అభిప్రాయాలు తెలియజేసే హక్కు ఉంటుందని అది చట్టపరిధిలో ఉండాలన్నారు. ప్రజల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చేసి అలజడి సృష్టించే కుట్రలు చేస్తున్న వారిపై జిల్లా అధికారులు సీరియస్‌గా ఉన్నారని డీఎస్పీ షరీఫ్ తెలిపారు. అలాంటి వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆక్రమణ తొలగింపులను సామరస్యంగా పరిష్కరించండి

### – శ్రీనివాసరెడ్డి, మాధవిరెడ్డి

కడప వైద్యవిభాగం, అక్టోబరు 29, ప్రభాతవార్త



సొంత రాజ్యాంగంతో సీఎం పరిపాలన మత విశ్వాసాలను విభిన్న మతాల సారాంశానికి కనీసం గౌరవం ఇవ్వకుండా తన సొంత రాజ్యాంగంతో సీఎం జగన్ పరిపాలన చేస్తున్నాడని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం నగరంలోని కృష్ణా కూడలిలో ఆక్రమణలు తొలగిస్తున్న యాకూబాబ్ మసీదు ప్రాంగణాన్ని కూడా ఇన్‌ఛార్జి మాధవితో కలిసి పరిశీలిం చారు. అధికారం ఉందని పోలీసుల అండతో తొలగించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ప్రజల ఇబ్బందులు తలెత్తితే డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు జిలానీబాషా, మాసాపేట శివ, జియావుద్దీన్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను వేధించడం తగదు




కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 29, ప్రభాతవార్త

బయోమెట్రిక్, ఫేషియల్ అటెండెన్స్ పేరుతో ఉపాధ్యాయులను వేధించడం తగదని గ్రేస్ పీరియడ్ తీసేయడం సకాలంలో వేయలేదనే సాకుతో మెమోలు పంపించడం, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయడం, 9.30 లోపు విద్యార్థుల హాజరు తీసుకోవాలని చెప్పడం తగదని ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.శ్రావణ్‌కుమార్ అన్నారు. కడపలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్య క్షులు పోగుల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ జీపీఎస్ విధానం, సీపీఎస్ విధానం కంటే అధ్వానమైనదని, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింప జేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి ఎస్.చెన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం 11వ పీఆర్‌సీ బకాయిలు, కరవు భత్యం బకాయిలను ఇంత వరకు విడు దల చేయకపోవడం శోఛనీయమని వవెంటనే విడుదలకు చర్యలు తీసుకోవా లని కోరారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నూతన టేబుల్ విడుదల చేయాలని కోరారు. జిల్లా పర్యటన కార్యకర్త జీవీ సత్యనారా యణ మాట్లాడుతూ సెప్టెంబరులో ఆన్‌లైన్ చేస్తామన్న ఏపీజీఎల్ఐ ఇంత వరకు చేయలేదని, లోన్లు పెట్టుకున్న వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సంపాదిత సెలవు నగదు మంజూరులో జాప్యాన్ని నివారించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు సుబ్బరాయుడు, ఎరుకల రెడ్డి, జిల్లా బాధ్యులు బాలనాయుడు, సుధాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, చంద్రమోహన్, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## యాదవులకు తెదేపాలో సముచిత స్థానం



కడప వైద్యవిభాగం, అక్టోబరు 29, ప్రభాతవార్త

తెదేపా ప్రభుత్వ హయాంలో యాదవులకు సముచిత స్థానం కల్పించామని కల్మషం లేని యాదవులకు కడప నగరంలో అండగా ఉంటే వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతామని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఇన్‌ఛార్జి మాధవి స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో కడప యాదవుల ఆత్మీయసమ్మేళనం తెదేపా యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు చిట్టిబోయిన సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీనివాసరెడ్డి, మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్ మంజూరు చేసినా నయా పైసా కూడా నిధులు కేటాయించకపోవడంతో యాదవులు అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచారన్నారు. బీసీలకు నిత్యం అండగా ఉండి వారి సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ తెదేపా అన్నారు. ఆదరణ పథకం పేరుతో చేతివృత్తులను ఆదుకున్నట్లు గుర్తు చేశారు. తాము గెలిచిన వెంటనే మందుగా యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగాదర్ యాదవ్, శ్రీనివాసమూర్తి యాదవ్, చిన్న మల్లయ్య, చలమయ్య యాదవ్, వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు, రెడ్డయ్య, పార్వతి, సుదాకర్ యాదవ్, చిన్న సుబ్బయ్య యాదవ్ తదితర యాదవ కుల సంఘీయులు పాల్గొన్నారు.

## ఆగిపోయిన జగనన్న కాలనీ నిర్మాణాలు



పోరుమామిళ్ళ, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని టేకూరుపేట జగనన్న కాలనీలో నిర్మాణాలు అర్థాంతరంగా ఆగిపోయాయి. ముఖ్యమంత్రి జగనమోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నవ రత్నాలలో భాగంగా జగనన్న కాలనీ ఏర్పాటు చేయాలని ఇల్లులేని ప్రతి పేద వాడికి జగనన్న ఇల్లు నిర్మించుకునేందుకు వీలు కట్టించిన ముఖ్యమంత్రి లక్ష్యం నెరవేరకుండా పోయిందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన రెండు మోటార్లు ఒకటి పూర్తిగా పాడై రెండు నెలల నుంచి పనిచేయడం లేదని, మరొక మోటారు పని చేస్తున్నా పైపులు పూర్తిగా దెబ్బతినడంతో నిర్మాణాలకు పూర్తిగా ఆటంకం ఏర్ప డిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సమీప కాలనీల లోకెళ్లి నీరు తెచ్చుకుంటున్నారఈ కాలనీలో 100 కుపైగా నిర్మాణాలు చేపట్ట వలసి ఉండగా కొన్ని మాత్రమే నిర్మించి మిగిలినవి అసంపూర్తిగా వదిలేయడంతో అక్కడ ముళ్ల కంపలతో నిండిపోయి కాలనీ నిర్మాణాలు ఆగిపోయి నట్లు స్థానికులు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించి జగనన్న కాలనీ నిర్మాణాలు పూర్తి చేయాలని కోరుతున్నారు.

## ఎన్‌హెచ్ రోడ్డుపై మట్టి రాళ్లు

### ప్రయాణీకులు ఇక్కట్లు

గోపవరం,అక్టోబర్ 29 ప్రభాతవార్త ;



మండలంలోని బద్వేలు నెల్లూరు ప్రధాన రహదారిలో (ఎన్‌హెచ్67) బద్వే లు వైపు నుంచి పిపి కుంట వైపుకు నీటిని తరలిం చేందుకు పైపు లైను పనులను నిర్వహిస్తున్నారు.ఈ పైపు లైను పనులను పూర్తి చేసిన వెంటనే రహదారి పైన ఉన్న మట్టి,రాళ్లను అక్కడే వదిలి వేస్తున్నారు. ఈ మేర కు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారు. రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. విపరీతమైన దుమ్ము రోడ్డుకిరు వైపులా ఉన్న గృహాల లోకి వెలుతుంది.ఈ మేరకు శ్వాసకోశ వ్యాదులు ఏర్పడి అనారోగ్యానికి గురవుతున్నా మని పరిసరాలలో నివాసం ఉంటున్న ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు చిన్నారులు, వృద్దుల పరిస్దితి మరింత ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా ఈ విషయాన్ని సంబందిత అదికారులు పరిశీలించి వెంటనే తగిన ఏర్పాట్లు చేసి రహదారి పైన ఉన్న మట్టిని తొలగించి ఆదుకోవా లని ప్రధాన రహదారికి ఇరు వైపులా ఉన్న ప్రజలు కోరుతున్నారు.పైపులైను పని పూర్తి అయిన వెంటనే అక్కడి మట్టిని తొలగించాలని కోరుతున్నారు.

## ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడిని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలతో విధుల్లోకి



మైదుకూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త

నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కావలిలో ఏపీఎస్ ఆర్టీసీ డ్రైవర్ బత్తుల రాంసింగ్ పైన కొందరు దుండగులు జరిపిన దాడిని ఖండిస్తూ దాడికి నిరసనగా మైదుకూరు డిపో నందు ఆదివారం ఉదయం 5-00 గం''ల నుండి మొదటి డ్యూటీ నుండి డిపో ప్రెసిడెంట్ బి.ఎస్.రెడ్డి, డిపో సెక్రటరీ జి.బి. సిద్దయ్య డిపో మాజీ సెక్రటరీ వి.ఎస్. రాయుడు కె.సి. కొండయ్య, ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం వి.ఎస్. రాయుడు మాట్లాడుతూ ఎంతో శ్రమతో రోడ్లమీద డ్యూటీ చేస్తున్న మాపైన దాడి చేయడం అమానుషమని అన్నారు. అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

## కంటిచూపు కోసం ఎన్ని శిబిరాలైనా ఏర్పాటు చేస్తా

### జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి



రాజంపేట అర్బన్, అక్టోబరు 29 ప్రభాతవార్త

కంటిచూపులేనివారికి కంటిచూపు వచ్చేలా చేసి చీకటి ప్రపంచం నుంచి వెలుగు చూసేందుకు ఎన్ని శిబిరాలైనా ఏర్పాటు చేస్తానని జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆకేపాటి ఎస్టేట్‌లో నేత్రవైద్య శిబిరాన్ని శంకర్ నేత్రాలయ చెన్నై వారి సహకారంతో ఏర్పాటు చేశారు. రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాల నుంచి కంటిచూపుతో బాధపడుతున్న పేదలు తరలి వచ్చారు. శంకర్ నేత్రాలయ నిపుణులు పరీక్షల అనంతరం ఆపరేషన్‌లు చేసేందుకు 37 మందిని ఎంపిక చేశారు. వారిని శంకర్‌నేత్రాలయ బస్సుల్లో అమర్‌నాథ్‌రెడ్డి దగ్గరుండి పంపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాలవారి కోసమే కంటివైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటివరకు వేలాదిమందికి ఆపరేషన్‌లు చేసి ఇబ్బంది లేకుండా చేశామని, ఇంకా ఎన్నిసార్లు అయినా శిబి రాన్ని ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తమకు స్ఫూర్తి అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్న వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బొల్లినేని రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండును వ్యాపార సంస్థగా మారుస్తున్న అధికారులు



మైదుకూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త

నాలుగురోడ్ల కూడలి లాగ రాయలసీమలో మైదుకూరు ఏపీఎస్ ఆర్టీసీ డిపో మరియు బస్టాండ్ ఉందని ప్రయాణికులు ఎక్కడికి వెళ్లాలన్న మైదుకూరు తప్పక తగిలి వెళ్ళవలసిందేనని అలాంటి డిపో బస్టాండ్‌ను కనుమరుగయ్యే విధంగా ఆర్టీసీ ఆదికారులు వ్యవహారిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్సల్స్ ద్వారా కార్గో ఆదాయం పెంచుకోవడం కోసం. వ్యాపార సమస్త లాగా ఆర్టీసీ బస్టాండ్ ను మారుస్తున్నారని అన్నారు. అదే కాకుండా లోపలకు వచ్చే బస్సులు మరియు బయటకు వెళ్లే బస్సుల దారి మళ్లించడం ద్వారా కడప మరియు తిరుపతి వెళ్లే బస్సులు నిల్చొనే విధానం ప్రయాణికులకు ఎంతో ఇబ్బందిగా ఉందని ప్రయాణికులు తెలిపారు, ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బస్సుల పాత పద్దతిని అవలంభించవలసిందిగా కోరారు. కొత్త పద్ధతి ద్వారా బస్సులు వెనకకు రావడంతో వెనకనుండి పాస్ అయ్యే బస్సులు స్పీడుగా రావడంతో వెనక వస్తున్న బస్సు కనిపించక తరుచుగా ప్రమాధాలు జరుగుతున్నాయ్యన్నారు.

## టీడీపీ కార్యకర్తలు తలనీలాలు సమర్పించి నిరసన

రాయచోటి, అక్టోబరు 29, ప్రభాతవార్త:



రాయచోటి నియోజకవర్గం తెదేపా యువ నాయకుడు మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మండిపల్లి భవన్ ఎదుట ఆదివారం తెదేపా శ్రేణులు కళ్లకు గంతలు కట్టుకొని మరికొందరు తలనీలాలు సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వేల కోట్లు ప్రజాధనం లూటీ చేసి ప్రజలను నిరుపేదలను చేశారన్నారు. ఇలా చేస్తే జగన్‌రెడ్డి కార్యక్రమాలను కూడా అడ్డుకుంటామని రాంప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. తెదేపా కార్యకర్తలు, నాయకులు సమన్వయం పాటిస్తున్నారని అవసరమైతే తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి



ఓబులవారిపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త

ఓబులవారిపల్లె మండలంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఇటీవల వై.కోట గ్రామంలో నిర్వహించిన నాకా బంధీ కార్యక్రమంలో ఎర్రచందనం వాహనాలు నాటు సారా, కోడిపందెం చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడే వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఉన్నారు.

## వైసిపి కార్యకర్త బెనర్జీపై భౌతిక దాడి అమానుషం

### ఖండించిన ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త

రాజకీయాలలో దళితులు ఎదగకూడదన్న ఇన్ఛార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అనుచరులతో వైసిపి దళిత కార్యకర్త బేనర్జీ పై భౌతిక దాడి చేయడం అమానుషం అని ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒకవైపు వైసీపీ ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు సామాజిక సాధికారత సాధించాలన్న సంకల్పంతో బస్సు యాత్ర చేపడుతున్న నేపథ్యంలో ప్రొద్దుటూరు టిడిపి నాయకులు దళితులు రాజ కీయాలలో ఎదగకూడ దన్న ఆలోచనతో భౌతిక దాడులు చేయడాన్ని ఆయన తీవ్రం గా ఖండించారు. ప్రవీణ్ నెలకొల్పాలన్న శాంతి ప్రొద్దుటూరు అంటే ఇలా దళితులపై భౌతిక దాడులు చేయడమే నా అని ప్రశ్నించారు. బెనర్జీ అనే యువ కుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటున్నారని తన అనుచరులు భరత్ కుమార్ రెడ్డి రామమోహన్ రెడ్డితో బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. వారి బెదిరింపులకు లొంగని బెనర్జీ పై ప్రవీణ్ ఆదేశాలతో భౌతిక దాడులకు దిగారు అన్నారు ఇప్పటికైనా పోలీసులు ఇలాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించి దోషులను వెంటనే అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు లేదంటే ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు వ్యక్తం చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమా వేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు జడ్పీ వైస్ చైర్మన్ జ్యేష్టాది శారద సర్పంచ్ మోపూరి ప్రశాంతి కౌన్సిలర్లు సత్యం జయంతి గుర్రం లావణ్య వైసీపీ నాయకులు గోసా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం

ప్రొద్దుటూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదర్శాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రొద్దుటూరులో విజయవంతం చేసిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు వైసీపీ శ్రేణులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు శాఖకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు సామాజిక గౌరవాన్ని సాధికారతను సాధించాలన్న సీఎం జగన్ సంకల్పాన్ని గుర్తించిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల నుండి విశేష స్పందన లభించడం సంతోషకరమన్నారు నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం మేరకు బస్సు యాత్రలో సుమారు 25 వేల మంది పాల్గొన్నారు. సమాజంలో అసమానతలు తొలగాలంటే సామాజిక సాధికారిత సాధించడమే నన్నారు. సామాజిక సాధికారతలో భాగంగానే ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారు కూడా గౌరవంగా జీవించేలా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం జగన్ అందించారన్నారు బడుగు బలహీన వర్గాలు పోరేటి విద్యను అభ్యసించే విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు జగన్ అమలు చేస్తున్న సామాజిక సాధికారతతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు అగ్రవర్ణాలతో సమానంగా సమాజంలో జీవించాలన్నదే ఆయన లక్ష్యమన్నారు. అగ్రవర్ణాలలో కూడా పేదవారికి ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత జగన్ కే దక్కుతుం దన్నారు జగన్ ఆశయాలను తోడుగా నిలిచి తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాల్సిన ఆవశ్యకత రాష్ట్ర ప్రజలకు అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు జడ్పీ వైస్ చైర్మన్ జేష్టాది శారద కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం ఒకరి అరెస్టు

చాపాడు అక్టోబర్ 29, ప్రభాతవార్త



మండల పరిధిలోని వెదురు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు చాపాడు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. వివరాలకు వెళితే పోలీసుల ముందస్తు సమాచారం మేరకు వెదురు గ్రామానికి చెందిన బొగ్గుల రెడ్డయ్య రెడ్డి అనే వ్యక్తి వద్దనుండి అక్రమంగా విక్రయిస్తున్న పది మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఐఆర్ఎస్ ఉండేలా రామనాథరెడ్డికి సన్మానం



ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

హాఫ్ మారథాన్ రన్ ఫర్ యూనిటీ సందర్భంగా ఐఆర్ఎస్ ఉండేల రామ్‌నాథ్ రెడ్డికి స్థానిక ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ సరస్వతి రెడ్డి, సెక్రెటరీ ఉషారాణి, భారతి, రాజ్యలక్ష్మి, సునంద, తనుజ, సుస్మిత పాల్గొన్నారు. ఈ సందర్భంగ సరస్వతి రెడ్డి మాట్లాడుతూ రామనాథరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఇలాంటి కార్య క్రమాల వలన పిల్లలకు మరియు పెద్దలకు ఆరోగ్యము మరియు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంచుతుందన్నారు.

## విమానంలో తిరుపతికి ప్రయాణించిన గుండె

### గుండె మార్పిడితో మరో జన్మ ఎత్తిన మండల వాసి

గోపవరం,అక్టోబర్ 29 ప్రభాతవార్త ;

సుదూర ప్రాంతం నుంచి ఓ గుండె విమానంలో తిరుపతికి ప్రయాణించి ఓ నిండు ప్రాణాన్ని కాపాడింది,ఓ యువకుడు చనిపోతూ పలువురి ప్రాణాలను కాపాడి నిజంగా ప్రాణాల దాతగా నిలిచారు.గారపాటి జయప్రకాష్ అనే యువకుడు కోద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన కృష్ణా జిల్లా చినముత్తేవి గ్రామానికి చెందిన వ్యక్తి,తీవ్ర గాయాలకు గురైన జయ ప్రకాష్‌కు మెదడు మృతి చెందినట్లు ఆయనను పరీక్షించిన ఆయూష్ ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. అనంతరం విజయవాడలోని ఆయూ ష్ ఆసుపత్రి వైద్యులు గాయపడిన వ్యక్తి కుటుంబీకులతో సంప్రదించి వారికి నచ్చచెప్పి అవయవ దానం చేసేందుకు అంగీకరింప చేసారు. అనంతరం తిరుపతి లోని పద్మావతి ఆసుపత్రికి విమానంలో గుండె చేరుకొంది. విమానంలో వచ్చిన ఈ గుండెను మండలానికి చెందిన రామాపురం వాసి వెంకట సుబ్బయ్యకు అమర్చారు. కిడ్నీ, లివర్‌ను ఎంతో దూరంలోని మణిపాల్ ఆసుపత్రికి శర వేగంగా తరళించారు. అవయవ దానం వల్ల పునర్ జన్మ లభిస్తుంది.

**ప్రకటన**

ఇందు మూలముగా అందరికీ తెలియ జేయడమేమనగా నేను 10-10-2023వ తేదీన చెన్నూరు ఎంఆర్ఓ ఆఫీసు నుండి బయనపల్లిలోని మా ఇంటికి పోవుచుండగా నా ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్ నెం. 3437/1961 తేదీ : 31-10-1961 విక్రయ దస్తావేజు మా అబ్బగారైన కుప్పిరెడ్డి వెంకటరెడ్డి తండ్రి చిన్న సుంకిరెడ్డి వారి పేరుతో ఉన్న విక్రయ దస్తావేజు పోయినది. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు ఇవ్వవలసినదిగా కోరడమైనది. మరియు తగిన పారితోషికం ఇవ్వబడును. సదరు డాక్యుమెంటు సంబంధిత ఆస్తిపైన ఎవరైనా లావాదేవీలు జరిపిన యెడల నేను తీసుకొనబోవు చర్యలకు బాధ్యులగుదురు. మరియు నేను బ్యాంకు లోను కొరకు ప్రయత్నం చేయుచున్నాను. ఎవరికైనా అభ్యంతరము ఉన్న యెడల వారం రోజుల లోపు తెలుపగలరు.

**కుప్పిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి,**
**డోర్ నెం. 2/203, బయనపల్లి గ్రామం,**
**చెన్నూరు మం॥ కడప జిల్లా.**
**ఫోన్ నెం. 8074281356**

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కిశోర్‌కుమార్‌రెడ్డి

**కలికిరి, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



మండలంలోని మ్రరికుంట పల్లె పంచాయతీలో ఆదివారం తెదేపా ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కు మార్‌రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. మ్రరికుంట పల్లె పంచాయతీలోని గాజులబండ కురవ పల్లెలో ఇటీవల గాలేటి సురేంద్ర భార్య గాలేటి సుభద్ర (35) పాము కాటుకు గురై మృతి చెందింది. సురేంద్ర కుటుంబం నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి ముఖ్య అనుచరులు. దీంతో సమాచారం తెలుసుకున్న కిశోర్‌కుమార్‌రెడ్డి సురేంద్ర కుటుంబాన్ని పరామర్శించి మృతురాలు సుభద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నడింపల్లె గ్రామంలో ఇటీవల పాము కాటుకు గురైన వీరభద్రయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, కలికిరి సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మ్రరికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, టీడీపీ సీనియర్ నాయకులు శివయోగి జగన్న, ఎం.ఆనందరెడ్డి, వాసనూరి చిన్నరెడ్డయ్య, ఎంఆర్ భద్రయ్య, వాసనూరి రాజేంద్ర, వాసనూరి వెంకటపతి, చల్లయ్య, వంబాల రెడ్డయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీ బయలుదేరిన అమృత కల్శాలు



**మదనపల్లె, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**

పట్టణంలోని నెహ్రూ యువకేంద్రం ఆదేశాల మేరకు గ్రామజ్యోతి సొసైటి, ఎంపిడిఓ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో అమృత కలశ యాత్ర నిర్వహించారు. ఈ కలశ యాత్రలో సేకరించిన మట్టిని ఆదివారం అమృత కళశాలతో ఢిల్లీకి బయలు దేరారు. అమృత మహోత్సవంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి మట్టిని సేకరించి ఇందులో పంచాయితీ నుంచి మండల స్థాయి వరకు అదికారు లు సేకరించిన మట్టిని నెహ్రూ యువ కేంద్రం అధ్యక్షులు మనికంట,గ్రామజ్యోతి సొసైటి వ్యవస్థాపకురాలు సుభద్రాకు ఎంపిడిఓ భానుప్రసాద్‌లకు అమృత కళశాల ను అందజేశారు. ఈ మట్టిని నా చేతుల మీదుగా ఢిల్లీకి తీసుకోవడం నా అదృష్టంగా భావిస్తూ ఆనందంగా ఉందన్నారు.

## పెరుగుతున్న టమోటా ధరలు

**కిలో టమోటా రూ.32**



**మదనపల్లె, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**

మదనపల్లె టమోటా మార్కెట్‌లో టమోటా ధరలు రోజు రోజు పెరుగుతున్నాయి. గత నాలుగు రోజులుగా ధరలు పెరుగుతుండడంతో కరువు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం టమోటా మార్కెట్‌యార్డులో కిలో టమోటా రనూ.32లు ధర పలకింది. ఇన్నాళ్ళు ధర లేక నష్టాలు బాటపట్టిన రైతులు కాస్త ఊరట చెందుతున్నారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో టమోటాను రైతులు జీవనాధార పంటగా సాగు చేస్తారు. ఆదివారం టమోటా మార్కెట్‌యార్డులో మొదటిరకం పదికిలోల బాక్స్ కనిష్ట రూ.250లు, గరిష్టం రూ.320, రెండవ రకం రూ.150నుంచి 248లు ధరలు పలికాయి. మార్కెట్‌కు 390మెట్రిక్ టన్నులు టమోటాలు వచ్చాయి. పశ్చిమ ప్రాంతాల్లో ఏడాది పొడవునా టమోటా పంట సాగుతూ ఉండడంతో ధరలు హెచ్చుతగ్గులుగా ఉంటాయి. ఒకొక్కసారి టమాటా ధరలు ఆకాశానంటుతాయి. మరోసారి పతన దశకు చేరుకొంటాయి. ఏదిఏమైనా నాలుగు రోజులుగా టమోటా ధరలు పెరుగుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోనే టమోటా మార్కెట్ వ్యాపార లావాదేవీలకు పెట్టింది పేరు మదనపల్లె, ఇక్కడ నుంచి తమిళనాడు, కేరళ, కర్నాటక, తెలంగాణ, మహరాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాలతో పాటు ప్రధాన నగరాలకు ఎగుమతి అవుతాయి. వేలాదిమంది కూలీలు జీవనోపాధి పొందుతున్నారు. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఉండడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శిగా డాక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి

**మదనపల్లె, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**



పట్టణంలోని బెంగుళూరురోడ్డులో రెడ్డిసంక్షేమ సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యదర్శిగనా డాక్టర్ ఐ.అనీల్‌కుమార్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంఘం ఉదయం 10గంటలకు ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి అధ్యక్షులు డాక్టర్. పి.ద్వారకనాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, సహాయ కార్యదర్శులు, కె.సుధాకర్‌రెడ్డి, వై.గిరిధర్‌రెడ్డి, కోశాదికారి ఏ.అంకిరెడ్డి, ఈసి సభ్యులు తట్టిశ్రీనివాసులురెడ్డి, దండు కరుణాకర్‌రెడ్డి, వై.నాగేశ్వర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, న్యాయ సలహాదారులు శేషరెడ్డి, ఆవుల శివరామిరెడ్డి, సమన్వయకర్త సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎదుగదల చూసి ఓర్వలేకనే నాపై ఆరోపణలు

**వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్‌అహ్మద్**


**మదనపల్లె, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**



నా రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వైసిపి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు బి.కొతల్తకోట మండల మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల పిటిఎం, బి.కొత్తకోట మండలాలకు చెందిన ఇరువురు టిడిపి నాయకులు సర్వేనెంబర్లు 312, 312ల్లోని ప్రభుత్వ కాలువలు, కుంటలు కబ్జా చేసి అక్రమ లేవుట్లు వేసినట్లు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారన్నారు. అదే సర్వేనెంబర్‌లో మరో 9మంది యజమానులు ఉన్నారని అయితే వారి పేర్లు ఫిర్యాదులో చేర్చకుండా నాపేరు పెట్టడం ఏంటని ప్రశించారు. ఈ సర్వేనెంబర్‌ల్లో నీటిపారుదల శాఖ ఇంజనీర్లు గత మూడు నెలల కాలంలో నాలుగు పర్యాయాలు సర్వే చేశారని ఎక్కడ చెరువు భూమి ఆక్రమణ గురికాలేదని తేల్చి చెప్పడం జరిగిందన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక తన ఎదుగుదలను ఓర్చుకోలేక ఇతర ప్రాంతాల వ్యక్తులు ద్వారా తనపై విమర్శలు చేయిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు ఇలాంటి విధానాలకు స్వస్థి చెప్పి వాస్తవాలు గ్రహించి ఆరోపణలు చేస్తే బాగుంటుందని తెలిపారు.

## ఓబులనాయునిపల్లె రోడ్డుకు మహార్ధశ

**రామసముద్రం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**



మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ ఓబులవారిపల్లె రోడ్డుకు మహార్ధశ కలిగింది. ఈ రోడ్డుకు రూ.3.80కోట్లు మంజూరు అయినట్లు సర్పంచ్ రెడ్డప్పనాయుడు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి,ఎమ్మెల్యే నవాజ్‌బాషాల సహకారంతో ఓబులనాయునిపల్లె రోడ్డుకు నిధులు మంజూరు చేశారన్నారు. చెంబకూరు రోడ్డు నుండి గ్రామానికి వెళ్ళే దారి అధ్వాన్నంగా ఉండడంతో అనేక సంవత్సరాలుగా రైతులు, ప్రజలు విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ చొరవచూపి ఎంపి తెలపగా ఆయన వెంటనే రూ.3.80కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో త్వరలో రోడ్డు పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎంపికి ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్పనాయుడు, ఎంపిటిసి రెడ్డప్ప, చంద్రారెడ్డి, రమణ, విజయ్,నరసింహా, లోకేష్,ఉపసర్పంచ్ దొరబాబు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే నిమ్మనపల్లెకు రాక

**నిమ్మనపల్లె, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లె మండలంలో నేడు ఎమ్మెల్యే నవాజ్‌బాషా పర్యటించనున్నారు. సోమవారం ఉదయం మండలంలోని రెడ్డివారనిపల్లె పంచాయితీ సోమనపల్లె కాలనీలో నూతన రోడ్డు నిర్మాణ భూమిపూజలో పాల్గొననున్నారు. అదే విధంగా మండలంలోని ముష్టూరు గ్రామ పంచాయితీ సచివాలయంలో కస్తూరి బాల, బాలికల స్కూల్ ముందు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు కార్యక్రమంల పాల్గొంటారని తెలిపారు. ఈ క్యాంపును ప్రతి వైసిపి కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

## సర్వేయర్‌పై దాడికి యత్నించిన వైసిపి నాయకులను అరెస్టు చేయాలి

**టిడిపి పార్లమెంటు బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్**

**కురబలకోట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**

పీలేరు తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ రెడ్డప్పపై దాడికి యత్నించిన అధికారపార్టీ నాయకులను అరెస్టు చేయాలని టిడిపి రాజంపేట పార్లమెంటు బీసిసెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ కోర్టు వివాదంలో ఉండే భూమికి తాను ఎంజాయ్‌మెంటు సర్టిఫికెట్ ఇవ్వడం కుదరదు అనడంతో సర్వేయర్ రెడ్డప్పపై వైసిపి నేతలు అనిల్‌రెడ్డి, సునీల్‌రెడ్డిలు నానా దుర్భాషలాడుతూ దాడికి యత్నించారని తెలిపారు. అధికారులకు, ప్రతిపక్ష నాయకులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్తితి ఏంటనిప్రశ్నించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. సర్వేయర్‌పై దాడి చేసిన వైసిపి నాయకులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## వివాహ వేడుకల్లో రక్తదాన శిబిరం

**కురబలకోట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**



అంగళ్ళు భారత్ కళ్యాణ మండపంలో హెల్పింగ్‌మైండ్ సంస్థ సభ్యుడు బషీర్ వివాహం సందర్భంగా వివాహ వేడుకల్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. హెల్పింగ్‌మైండ్ రక్తదాన శిబిరంలో పలువురు రక్తదానం చేసి సంస్థ నిర్వాహకులు అబూబక్కర్ సిద్దక్ శభాష్ అన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి రక్తదానం ముఖ్య ఉద్దేశంతో హెల్పింగ్‌మైండ్ సంస్థ సేవలు అందిస్తూ ఉందని అయితే సంస్థ సభ్యులు బషీర్ వివాహ వేడుకల్లో రక్తదాన శిబిరం వల్ల చాలా మందికి రక్తదానంపై అవగాహన వస్తుందన్నారు. 18ఏళ్ళు నిండిన యువతీ, యువకులు రక్తదానంకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు పురుషోత్తం, పవన్, కిరణ్, సందాని తదితరులు పాల్గొన్నారు.

## ఇటు ప్రభుత్వం - అటు న్యాయ వ్యవస్థ కళ్ళు తెరవాలి

**మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌గౌడ్**



**రామసముద్రం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**

ప్రజాపరిపాలన గాలికి వదిలేసి ప్రతిపక్షాల గొంతు నొక్కి కక్షసాధింపుగా అప్రజాస్వామిక, అరాచక, నియంతృత్వ పాలన సాగిస్తున్న జగన్‌రెడ్డికి, కళ్ళకు గంతలు కట్టుకొన్న న్యాయ వ్యవస్థ కళ్ళు తెరిచి న్యాయాన్ని కపాడాలని మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌గౌడు అన్నారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయకున్నా అక్రమంగా అరెస్టు చేసి విచారణ పేరుతో యాభైరోజులుగా జైలులో పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ దోరణిని నిరసిస్తూ గత యాభైరోజులుగా టిడిపి వివిధ కార్యక్రమాలతో నిరసన ప్రదర్శనలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం సాయంత్రం మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌గౌడు ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు స్థానిక అంబేద్కర్ కూడలిలో కళ్ళు తెరవాలి అనే కార్యక్రమంలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన ప్రదర్శన చేశారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి న్యాయదేవత కళ్ళు తెరవాలి అంటూ నినాదాల చేశారు.కార్యక్రమంలో నాయకులు క్రిష్ణంరాజు, కొండూరు నారాయణరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనాథ్, శ్రీకాంత్, జయకుమార్‌శెట్టి, బండ్ల జనార్ధన్, చెంగారెడ్డి, ఎల్.శివ, క్రిష్ణమూర్తి, బోయ, రాజేష్, వెంకటరమణ, శివశంకర్, విశ్వనాథ్, హోటల్‌నారాయణ, వాల్మీకి కిట్టరావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లెలో వ్యక్తి ఆత్మహత్య

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**



పట్టణంలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకొన్న ఘటన ఆదివారం సాయంత్రం మదనపల్లెలో జరిగింది. పోలీసుల కథనం మేరకు స్థానిక పోస్టల్ అండ్ టెలికాం కాలనీకి చెందిన ఎం.శ్యామ్(46) తాను నివాసం ఉన్న ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి బాధితున్ని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందాడు. పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గురుకుల కళాశాలలో జిల్లా హ్యాండ్‌బాల్ జట్టుకు క్రీడాకారులు ఎంపిక



**కేవీ.పల్లె, అక్టోబరు 29 ప్రభాతవార్తః**

స్థానిక మండలంలోని గ్యారంపల్లె గురుకుల జూనియర్ కళాశాల లో పూర్వపు చిత్తూరు జిల్లా హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పూర్వపు చిత్తూరు జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల యందు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలు పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-19 విభాగంలో హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపికలు జరిగాయి. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చెన్నకేశవులు సభాధ్యక్షులుగా వ్యవహరించి మాట్లాడుతూ తమ కళాశాల వేదికగా జిల్లా స్థాయి జట్టుకు క్రీడాకారులు ఎంపిక పోటీలు జరగడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు బాలురు నుంచి బాలికల నుంచి ఒక జట్టు చొప్పున ఎంపికైయ్యారు. వీరు కర్నూల్‌లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాత చిత్తూరు జిల్లా జట్టు తరపున ఆడతారు. ఎంపికైన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపక బందం అభినందించారు.

## బిస్మిల్లా ఆటోయూనియన్ డ్రైవర్లు రక్తదానం



**పీలేరు, అక్టోబరు 29 ప్రభాతవార్తః**

స్థానిక సీఐ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక బిస్మిల్లా ఆటోయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేషావలి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటి ఎస్పీ కార్యాలయంలో బిస్మిల్లా ఆటోయూనియన్‌డ్రైవర్లు రక్తదానం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం పూర్వజన్మ సుకతం అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు వెంకటేష్, సుబ్బారావు, మదు, బిల్లా సుబ్రమణ్యం, బంగారంచు రమణ సుబ్బు, హరీష్, సురేష్, శంకరనాయక్, సయ్యద్‌బాషా, వసీమ్, అక్రమ్, మాబాషా, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు ఫిర్యాదు



**పీలేరు, అక్టోబరు 29 ప్రభాతవార్తః**

పీలేరు మండల మాలమహానాడు కార్యాలయంలో మండల ప్రచారకార్యదర్శి దప్పేపల్లె ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి నగిరిమడుగు సుభాష్, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున మాట్లాడుతూ మాలమహానాడు ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలుగా పీలేరు పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని పలుమార్లు జిల్లా, మండల స్థాయి రెవెన్యూ శాఖ అదికారులకు ఎన్నో వినతిపత్రాలు సమర్పించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన స్థలం కేటాయింపులో వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేవారు. గడిచిన 8నెలల కాలంలో ఒక జిల్లా ఉన్నత స్థాయి అధికారికి అంబేద్కర్ భవనం కొరకు స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రాన్ని సమర్పిస్తే ఏమి ఎస్సీలకు భూములు లేవా మీభూములు అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించండని అవహేళనగా మాట్లాడారన్నారు. ప్రపంచ దేశాలు గర్వించదగ్గ విధంగా రాజ్యాంగ రచన చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి పేరుపై భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూఅధికారులపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టరీ ప్రసాద్‌కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గసభ్యులు ధరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవరుపై దాడికి నిరసన



**పీలేరు, అక్టోబరు 29 ప్రభాతవార్తః**

కావలి ఆర్టీసీ డిపో డ్రైవరుపై దాడి జరిగిన దాడికి నిరసనగా పీలేరు డిపో ఉద్యోగులు నిరసన తెలియజేస్తూ ఈఘటనపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అంతర్గత సమావేశం



**కేవీ.పల్లె, అక్టోబరు 29 ప్రభాతవార్తః**

మండలంలోని మిన్నంరెడ్డిగారిపల్లెలో మండల అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో కమిటీ అంతర్గత సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బెజవాడ దినేష్, జిల్లా కార్యదర్శి కే.రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెజవాడ దినేష్ మాట్లాడుతూ రానున్నది జనసేన టీడీపీ ప్రభుత్వమే కావున ఈఐదు నెలలు ఎవరికి భయపడకుండా కష్టపడి పనిచేసి నిరంకుశ నియంత పాలనను అంతమొందించి సుస్థిర పాలనను అందించవలసిందిగా కోరుకుంటూ పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఎవరికి ఇచ్చినా కష్టపడి పనిచేసి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది. కేవీ.పల్లె మండలంలో జనసేన తెదేపా సమన్వయకమిటీని నియమించుటకు చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## బంకును తొలగించాలని నిరసన



**జమ్మలమడుగు, అక్టోబరు 29, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు పట్టణ స్థానిక పోలీసు స్టేషన్ ఎదురుగా ప్రభుత్వ స్థలంలో నెలకొల్పిన బంకును తక్షణం తొలగించాలని డిమాండ్ చేస్తూ పోలీసు స్టేషన్ ఎదుట ఆదివారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలో స్థానిక పోలీసు స్టేషన్ సబ్ రిజిస్టర్ కార్యాలయం మరియు తహసీల్దార్ కార్యాలయం కూడలిలో నిరంతరం రద్దీగా ఉండే ప్రభుత్వ స్థలంలో పోలీసు స్టేషన్‌కు అడ్డంగా బంకు ఏర్పాటు చేయడం దారుణమని ప్రజలకు అసౌకర్యంగా ఉండే ఇలాంటి చర్యలను నాయకులు ప్రోత్సహించడానికి రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జిల్లా ఇన్‌ఛార్జి వెలగచర్ల శివయ్య మాదిగ, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిన్నయ్య, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు దస్తగిరి, చంద్రకుమార్, మాల మహానాడు నాయకులు నాగరాజు, గోపాల్ మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు విజయరాణి, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోటా పోటీగా బాస్కెట్‌బాల్ పోటీలు



**మదనపల్లెక్రైం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :**

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు రెండవ రోజు బాలుర విభాగంలో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఈస్ట్‌గోదావరి, అనంతపురం పోటీ పడగా ఈస్ట్ గోదావరి 51-29 పాయింట్లతో అనంతపురంపై గెలుపొందింది. కర్నూల్, క్రిష్ణల మద్య జరగగా 12-52తేడాతో క్రిష్ణ గెలుపొందింది. చిత్తూరు, విశాఖల మద్య జరగగా విశాఖ 56-45తేడాతో గెలుపొందింది. వెస్ట్ గోదావరి ప్రకాశం మద్య పటీ జరగగా వెస్‌గోదావరి 37-36 తేడాతో ప్రకాశంపై గెలుపొంది సెమిఫైనల్‌కు చేరాయి. అదేవిధంగా బాలికల క్వార్టర్స్ ఫైనల్‌లో వెస్ట్‌గోదావరి విశాఖల మద్య పోటీ జరగగా వెస్ట్ గోదావరి 38-32తో తెలుపొందింది. ఈస్ట్‌గోదావరి, కర్నూల్ మద్య పోటీ జరగగా ఈస్ట్ గోదావరి 30-02తేడాతో గెలుపొందింది.

## రెవెన్యూ అధికారిపై దాడికి యత్నించడం అమానుషం

**టీఎల్ వెంకటేష్**

**పీలేరు, అక్టోబరు 29 ప్రభాతవార్తః**



మండల తహశీల్దారు కార్యాలయంలో మండల సర్వేయర్‌పై దాడికి యత్నించిన వారిపై పోలీసులు కేసు నమోదుచేసి వారిని తక్షణమే అరెస్టు చేయాలని సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ ఆదివారం ఓ ప్రకటనలో డిమాండు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగస్తులపై ఆపార్టీ నాయకుల దాడులు ఎక్కువైయ్యాయని టీఎల్ వెంకటేష్ అన్నారు. రాష్ట్రంలో డాక్టర్ సుధాకర్, మరో మహిళా డాక్టర్ రాయచోటి పట్టణంలో ప్రభుత్వ కార్యాలయంలోనే అధికారులపై దాడులకు పాల్పడడం చూశామన్నారు. గడిచిన రెండు, మూడు నెలల్లో నెల్లూరు జిల్లాలో కావలి వద్ద ఆర్టీసీ డ్రైవరుపై దారుణంగా దాడిచేయడం, పీలేరు పట్టణంలో తహశీల్దారు కార్యాలయంలో సర్వేయర్‌పై దౌర్జన్యం చేసి దుర్భాషలాడటం చూస్తుంటే ఈరాష్ట్రంలో వారు చెప్పినది వినకుంటే అధికారులైన ప్రతిపక్ష నాయకులైన ప్రజాస్వామిక వాధులైన ఎవరిపైన మేము దాడులు చేస్తాం అని బరితెగించి ఉన్నారని వారన్నారు. ఈసంఘటనలపై పోలీసులు కేసులు నమోదుచేసిన అధికార పార్టీ నాయకులు వత్తిళ్ల వల్ల వారిని ఏమి చేసుకోలేక పోలీసులు ఆత్మసాక్షిని చంపుకుని పనిచేస్తున్నారన్నారు. ఏప్రభుత్వం అధికారంలో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అధికారులకు అండగా ఉండి వారి పక్షాన పోరాటం చేస్తుందన్నారు.

## పురస్కారాల ప్రదానం కోసం దరఖాస్తులు ఆహ్వానం

**పీలేరు, అక్టోబరు 29 ప్రభాతవార్తః**



సమాజంలోని ప్రతి రంగంలో నిత్యం అనేక మంది నిస్వార్థమైన సేవలు అందిస్తున్న వారిని గుర్తించి డాక్టర్ అబ్దుల్ కలాం 92వ జయంతి మహోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించుకోవడం అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ప్రధాన లక్ష్యమని సంస్థ అద్యక్షురాలు డాక్టర్ సరోజమ్మ తెలిపారు. ఆదివారం ఆమె పీలేరులో విలేకరులతో మాట్లాడుతూ 20 మంది ప్రముఖుల పేర్లతో 300 మంది విశిష్టమైన వ్యక్తులను గుర్తించి ఘనంగా సత్కరించుకోవడం సంస్థ ఉద్దేశమని అన్నారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం 92వ జయంతి పురస్కరించుకుని జీవన సాఫల్య పురస్కారాలను సామాజిక సేవలు, ఎన్జీఓ పారిశ్రామిక వేత్తలు, నాయకులు, సంఘ సంస్కర్తలు, నాటకరంగం రచయితలు, ఫోటోగ్రఫీ, మేకప్ మ్యాన్ డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు, సినీ ఫైటర్, ఎడిటర్లు, జానపద కళాకారులు, డాక్టర్లు, విద్య, వైద్య న్యాయవాద సాంస్కృతిక , నాటక, సినీ నటీనటులు, ఫైటర్స్, అర్చకులు, డబ్బింగ్ ఆర్టిస్టులు, ఫ్యాషన్ డిజైనర్లు, సంగీత, నత్య, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రయివేటు, ప్రభుత్వ రంగాల్లో ఉన్నవారందరూ ఈఅవార్డులకు 2023 నవంబరు 10లోగా తమ పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## నిజం గెలవాలి సైకిల్ రావాలంటూ టిడిపి నిరసన

**చిట్వేలి, అక్టోబరు 29 ప్రభాతవార్త**



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును వ్యతిరేకిస్తూ టిడిపి పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు కళ్లు మూసుకుపోయిన ప్రభుత్వానికి ఇవే మా నిరసలంటూ చిట్వేలి మండల పరిధిలోని సి.కందులవారిపల్లె గ్రామంలో 'నిజం గెలవాలి న్యాయం గెలవాలి సైకో పోవాలి సైకిల్ రావాలి' అన్న నినాదంతో కళ్లకు గంతలు కట్టుకుని టిడిపి సీనియర్ నాయకులు బాలు రామాంజనేయులునాయుడు, కాకర్ల లారీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. రుజువు లేని కారణాలతో అరెస్ట్ చేసి 50 రోజులు కావస్తున్నా నిరూపించలేని కేసులు పెట్టి మా నాయకుడిని అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. నిరంకుశ జగన్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, వైసిపి కుట్రలను గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు ఓటుతో సమాధానం చెబుతారని ఆ రోజులు ఎంతో దూరంలో లేవని వారు అన్నారు. మచ్చలేని మా నాయకుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తాడని, విజయం మాదేనని తమ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అబివృద్ధిని మరచి కక్ష్యపూరిత పాలన కొనసాగించడం జగన్ ప్రభుత్వానికే చెల్లిందని వారు అన్నారు. ఆర్థిక తిరోగమణంలో పయనిస్తున్న ఆంధ్ర రాష్ట్ర పురోగతి చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి యువ నాయకులు కాకర్ల నాగార్జున, మన్నూరు సత్యనారాయణ, కాకర్ల కోటేశ్వరరావు, ప్రణయ్, దేరంగుల వెంకటేష్, ధనుంజయ, కస్తూరి చంద్రయ్య, స్థానిక సర్పంచ్ యామల శ్రీదేవి, ఉపసర్పంచ్ బాలు రెడ్డయ్య, పెద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు ప్రజలు చుక్కలు చూపిస్తారు

– జిల్లాలో టీడీపీ జెండా రెపరెపలాడాలి

– తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప వైద్యవిభాగం, అక్టోబరు 29, ప్రభాతవార్త:

రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాబోవు ఎన్నికల్లో ప్రజలు చుక్కలు చూపిస్తారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని మద్రాస్ రోడ్డులో రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో ఆదివారం కడప నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి రెడ్డప్ప గారి మాధవి అధ్యక్షతన కడప నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైకాపా నేతలు అక్రమ కేసులతో భయపెట్టిన కార్యకర్తలు బెదరక రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా 165 సీట్లు గెలిచి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముందుగా నేతలు టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున చిన్నచౌకు వైఎస్ఆర్ కూడలిలో కళ్లకు గంతలు కట్టుకొని నిజం గెలవాలని చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప నియోజకవర్గ టీడీపీ నాయకులు,మహిళలు హాజరయ్యారు.

## బెనర్జీపై దాడి ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త:





రాచమల్లు అనుచరుడు బెనర్జీపై శనివారం వేటకొడవళ్లతో దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ నాగరాజు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఘటన వివరాలు వెల్లడించారు. దాడిలో పాల్గొన్న భరత్‌కుమార్‌రెడ్డి, ముదిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిపై కుట్ర,హత్యయత్నం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీసెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## 31న త్రోబాల్ క్రీడా పోటీలు

రామాపురం, అక్టోబరు 29, ప్రభాతవార్త:

రామాపురం మండలంలోని నీలకంఠారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 31వ తేదీ మంగళవారం స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-14, 17 బాలుర, బాలికల త్రోబాల్ క్రీడా పోటీలు జరుగుతున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ ఆర్గనైజర్ నరేంద్రకుమార్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కడప అన్నమయ్య, ఉమ్మడి జిల్లాలోని క్రీడాకారులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు మంగళవారం ఉదయం 9 గంటలకే నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ హైస్కూలుకు హాజరుకావాలని వారు తెలిపారు. ఈ క్రీడా పోటీలు సజావుగా కొనసాగేందుకు సహకరించాలని వారు కోరారు.

## 3వ పట్టణ సీఐగా వెంకట రమణారావు

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు త్రీ టౌన్ సీఐగా వెంకట రమణారావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీసులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందిద్దాం

సంకెళ్లతో సంకల్పాన్ని ఆపలేరు : టీడీపీ జాతీయ నేత నల్లారి



కలికిరి, అక్టోబరు 29, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కలికిరి రాష్ట్రంలో అరాచక, చీకటి పాలనకు అంతమొందించి వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి కుట్రలను తిప్పికొట్టాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన నగిరిపల్లి తమ స్వగ్రామంలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులతో కళ్లకు గంతలు కట్టుకొని నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా ఆయనకు మద్దతు తెలుపుతూ ఐదు నిమిషాల పాటు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. వైకాపా ప్రభుత్వం నాయకులు చేస్తున్న దురాగతాలకు ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వీరు చేస్తున్న అక్రమాలు దౌర్జన్యాలు ఎండకడుతున్నాడని చంద్రబాబును ప్రజలమధ్యకు రానీకుండా చేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు. రాష్ట్ర రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాల భూమినిచ్చారు. వేల కోట్ల విలువైన భవనాలు నిర్మాణం చేపడితే బీడు భూమిగా మార్చారు. పేదల కోసం 12లక్షల టిడ్కో ఇళ్ల నిర్మిస్తే వాటిని ఇవ్వడానికి బుద్ధిపుట్టక నిరుపయోగంగా మార్చారని నాలుగున్నరేళ్ల గడిచినా ఒక్క ఇటుక రాయి వేసిన పాపానపోలేదన్నారు. భూములిచ్చిన రైతుల్ని రోడ్డున పడేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో కనబరిచి ప్రపంచమంతా చంద్రబాబు వైపు చూసే విధంగా సంచలనంగా నిలిచారని అన్నారు. ఉచిత పథకాలను అమ్ముడు పోకుండా అభివృద్ధిని ప్రశ్నిస్తే భవిష్యత్తు బాగుంటుందని ప్రజల నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే ఆదివారం ప్రజలకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

టిడిపి నేత గంటా నరహరి

రాజంపేట అర్బన్, అక్టోబరు 29 ప్రభాతవార్త



కరవు పరిస్థితులతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశంపార్టీ నేత గంటా నరహరి డిమాండ్ చేశారు. పంటనష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆదివారం వరదయ్యగారిపల్లె, బ్రాహ్మణపల్లె ప్రాంతాల్లో అరటి తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు ప్రధాన కాలువలో నీటి ప్రవాహం లేకపోవడంతో గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ నిర్లక్ష్యం వల్లే ప్రాజెక్టు కొట్టుకుపోయి రెండేళ్లు కావస్తున్నా పునర్నిర్మాణ పనులు చేపట్టలేదని ధ్వజమెత్తారు. అనంతరం పార్టీ సీనియర్ నేత డాక్టర్ పారా సుబ్బానాయుడును కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## నిజం గెలవాలి... చంద్రబాబు విడుదల కావాలని టిడిపి నిరసన



నందలూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త

నందలూరు మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు పిలుపు మేరకు నాగిరెడ్డిపల్లి పంచాయతి సర్కిల్ వద్ద మండల నాయకులు, కార్యకర్తలు కలిసి కళ్లకు గంతలు కట్టుకుని నిజం గెలవాలి.. చంద్రబాబు జైలు నుండి విడుదల కావాలని నినాదాలు చేశారు. చంద్రబాబునాయుడుకు వస్తున్న ప్రజాధరణ చూడలేక అక్రమ కేసుల్లో ఇరికించి జైల్లో పెట్టడం ద్వారా ప్రతిపక్షం లేకుండా వారికి నచ్చిన విధంగా పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వానికి టిడిపి రాష్ట్ర బిసి ప్రధాన కార్యదర్శి తాటి సుబ్బరాయుడు, టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వేణు, మండల ఉపాధ్యక్షుడు చామంచి పెంచలయ్య, నాయకులు రాము, సురేష్, మునుస్వామి, గౌస్‌బేగ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమానికి విద్యార్థుల బియ్యం వితరణ





చిట్వేలి, అక్టోబరు 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని తిమ్మాయపాళెం క్రాస్ శ్రీశ్రీశ్రీ దత్తగిరి నారాయణ తపోవన అభయాంజనేయస్వామి ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు 2002-03 సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి 130 కిలోల మసూర బియ్యం ఆదివారం ఆశ్రమ నిర్వాహకులు నాగేశ్వరమ్మకు అందించారు. గారపాటి లక్ష్మీదేవి, ఆత్మారెడ్డి, చంద్రశేఖర్, శివ, వెంకీ, కేదర్ రవి, చెంగల్‌రాయుడు ఇంకా పదో తరగతి పూర్వ విద్యార్థులందరూ తమ సహాయ సహకారాన్ని రానున్న రోజుల్లో కూడా పూర్తిగా అందిస్తామని తెలియజేశారు. అవసరాన్ని గుర్తించి ఆశ్రమానికి యువత సహాయం చేయడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులు చదువుతో పాటు ఆధ్యాత్మికానిన అలవర్చుకోవాలి



కడప వైద్యవిభాగం, అక్టోబరు 29, ప్రభాతవార్త:

కడప నగరంలోని సబ్ జైలు దగ్గర ఉన్న మదరసా ఉస్మాన్ బిన్ అఫాన్ మైదానంలో ఉచిత మెగా వైద్య శిబిరం మరియు విద్యార్థులకు బహుమతులు ప్రదాన కార్యక్రమాన్ని కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డా.ముక్తార్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు డా.ఎన్.తులసిరెడ్డి, కర్నూలు మజలిసే ఉలమా అయిమ్మ ప్రెసిడెంట్ మౌలానా జుబేర్ అహ్మద్‌ఖాన్, రషీద్, భీమవరం మక్కా ఇస్లామిక్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ సిద్దిక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, అప్సర్‌ఖాన్ ఫౌండేషన్ డైరెక్టర్ అప్సర్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత శిఖరాలు పొంది చదువుతో పాటు ఆధ్యాత్మికాన్ని అలవరుచుకోవాలన్నారు. సీరుతున్నబి (సల్లల్లాహు అలైహి వసల్లం) పోటీ పరీక్షలలో పాల్గొని విజేతలైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. అలాగే ఉచిత వైద్య శిబిరానికి ఫైం హాస్పిటల్ వారి సహకారంతో పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొని ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. బీపీ, షుగర్, యూరిన్, రక్త పరీక్షలు తదితర వ్యాదులను కూడా ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## 8మంది జూదరులు అరెస్టు



వేంపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త :

వేంపల్లెలోని పులివెందుల రోడ్డు ప్రాంతాల్లో ఆదివారం జూదం ఆడుతున్న 8మంది జూదరులను అరెస్టు చేసినట్లు వేంపల్లె సీఐ చాంద్‌బాషా తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు ఎస్సై తిరుపాల్‌నాయక్, సిబ్బంది దాడులు నిర్వహించి జూదరుల నుండి రూ.1.53లక్షల నగదును స్వాధీనం చేసుకుని వారిని స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. మట్కా, జూదం, అక్రమ మద్యం, నాటుసారా తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్ల మధుసూధన్‌వర్మ, ఆంజనేయులు, కానిస్టేబుల్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కోనేటి ప్రతాప్‌రెడ్డి



రాయచోటి, అక్టోబరు 29, ప్రభాతవార్త:

బీజేపీ టెక్నికల్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోనేటి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అల్లాబకాష్ సమక్షంలో కోడూరు నియోజకవర్గం కాంగ్రెస్ మహిళా నాయకురాలు గోసాల దేవి, పీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య ఆధ్వర్యంలో పార్టీ 3 రంగుల కండువా కప్పుకున్నారు. పుల్లంపేట మండలం, అనంతపల్లెకు చెందిన ప్రతలాపరెడ్డి ఉమ్మడి కడప జిల్లాలో బీజేపీలో ముఖ్య నాయకుడిగా ఉంటూ పుల్లంపేట పరిధిలోని గ్రామ సర్పంచి ఎన్నికల్లో చక్రం తిప్పిన నాయకుడుగా ప్రసిద్ధి. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మతత్వ పార్టీలో కుల మత రాజకీయాలు చేయలేక అన్ని కులాలు అన్ని మతాలకు ప్రాంతాలకు కలుపుకుపోయే ఏకైక పార్టీ కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రసంగాల పట్ల ఆకర్శితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెన్నకేష్ణ, ఖాదర్, రమణ, నూరుల్లా, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన

– టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



గాలివీడు, అక్టోబర్ 29(ప్రభాతవార్త):

రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతున్నదని ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం గాలివీడు గేటు నుండి టీడీపీ నాయకుడు రుద్రగోపి నూతనంగా ఏర్పాటు చేసిన మటన్ షాపును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై అన్యాయంగా అక్రమ కేసులతో జైలుకు పంపి అధికారంలోకి రావడానికి కుట్రలతో పన్నాగాలను పన్నుతున్న వైకాపా నాయకులకు 2024 ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ ప్రభుత్వంలో అన్నివర్గాల వారు అన్యాయానికి గురయ్యారని తద్వారా ప్రజా వ్యతిరేకత రోజు రోజుకూ పెరుగుతున్నదని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలందరికీ సమన్యాయం జరిగిందన్నారు. ఈరోజు మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే వివిధ రాష్ట్రాల్లో మరియు ప్రపంచంలోని వివిద దేశాలలో చంద్రబాబు అక్రమ అరెస్టును కండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ వల్ల ఆయన అవలంబించిన విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువత అంతా వివిధ దేశాలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ సుఖంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగులకు, అనాధలకు, వృద్ధులకు సరుకులు పంపిణీ



గాలివీడు, అక్టోబర్ 29(ప్రభాతవార్త):

మండలంలోని బోరెడ్డిగారిపల్లెకు చెందిన కువైట్ ఆదర్శ ఫౌండేసన్ సభ్యుల ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా వృద్ధులకు వికలాంగులకు, అనాధలకు సరుకులు బియ్యం దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం పలు ప్రాంతాలలోని అనాధ ఆశ్రమాలు, వికలాంగుల కేంద్రాలలో ఫౌండేసన్ సభ్యులు ఆంజనేయులు, బాలాజీలు వృద్ధులకు, వికలాంగులకు, అనాధలకు సరుకులు, దుస్తులు అందజేశారు. కువైట్‌లోని దాతల సహకారంతో జిల్లా వ్యాప్తంగా దాదాపు రూ.20 లక్షల మేర వృద్ధులు, వికలాంగులు, అనాధల సేవలకు ఎంతో కొంత సహాయం చేయాలనే సేవాభావంతో వినియోగిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజం గెలవాలి సైకిల్ రావాలంటూ టిడిపి నిరసన

చిట్వేలి, అక్టోబరు 29 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ టిడిపి పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు కళ్ల మూసుకుపోయిన ప్రభుత్వానికి ఇవే మా నిరసనలంటూ చిట్వేలి మండల పరిధిలోని సి.కందులవారిపల్లె గ్రామంలో 'నిజం గెలవాలి న్యాయం గెలవాలి సైకో పోవాలి సైకిల్ రావాలి' అన్న నినాదంతో కళ్లకు గంతలు కట్టుకుని టిడిపి సీనియర్ నాయకులు బాలు రామాంజనేయులునాయుడు, కాకర్ల లారీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. రుజువు లేని కారణాలతో అరెస్ట్ చేసి 50 రోజులు కావస్తున్నా నిరూపించలేని కేసులు పెట్టి మా నాయకుడిని అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. నిరంకుశ జగన్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, వైసిపి కుట్రలను గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు ఓటుతో సమాధానం చెబుతారని ఆ రోజులు ఎంతో దూరంలో లేవని వారు అన్నారు. మచ్చలేని మా నాయకుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తాడని, విజయం మాదేనని తమ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అబివృద్ధిని మరచి కక్ష్యపూరిత పాలన కొనసాగించడం జగన్ ప్రభుత్వానికే చెల్లిందని వారు అన్నారు. ఆర్థిక తిరోగమణంలో పయనిస్తున్న ఆంధ్ర రాష్ట్ర పురోగతి చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి యువ నాయకులు కాకర్ల నాగార్జున, మన్నూరు సత్యనారాయణ, కాకర్ల కోటేశ్వరరావు, ప్రణయ్, దేరంగుల వెంకటేష్, ధనుంజయ, కస్తూరి చంద్రయ్య, స్థానిక సర్పంచ్ యామల శ్రీదేవి, ఉపసర్పంచ్ బాలు రెడ్డయ్య, పెద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీతపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

శ్రీ శుద్ధచైతన్య ఆనంద స్వామిజి



బద్వేలు అర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం కనిగిరి సిద్ధి జ్ఞాన ఆశ్రమం నిర్వాహకులు శ్రీ శుద్ధ చైతన్య ఆనంద స్వాముల వారిచే 21 రోజుల పాటు భగవద్గీత, శ్రీ లలితా సహస్ర నామం, విష్ణు సహస్ర నామం, వేదాంత శ్లోకాలతో పాటు భగవద్గీతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పబ్బతి చక్రపాణితో పాటు పలువురు ఆర్యవైశ్యవర్త సంఘం కమిటి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు పాల్గొని భక్తి, శ్రద్ధలతో భగవద్గీత శ్లోకాలను ఆలపించారు. శ్రీ శుద్ధ చైతన్య ఆనంద స్వామి వారు భగవద్గీతలోని 12వ అధ్యాయం భక్తివియోగంతో పాటు పలు శ్లోకాలను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ భగవద్గీత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు ఆర్యవైశ్యులు పాల్లన్నారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

పులివెందుల రూరల్, అక్టోబరు 29, ప్రభాతవార్త :



పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బాలాజి ఈవెంట్స్, డెకరేషన్స్, బృందావన్ ఫంక్షన్ హాల్ సౌజన్యంతో ధర్మావరానికి చెందిన నాట్యాచారిని మానస ఆధ్వర్యంలో మానస కళా కేంద్రం చిన్నారులచే జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.కార్యక్రమంలో బాలాజి,పరిపాలనాధికారి సుధాకర్ పాల్గొన్నారు.

## కళ్లు మూసుకుపోయిన నియంతకు న్యాయదేవతే కళ్లు తెరిపిస్తుంది

టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు



రాజంపేట అర్బన్, అక్టోబరు 29 ప్రభాతవార్త

అధికార అహంకారంతో అరాచక పాలనతో కళ్లు మూసుకుపోయిన నియంత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి న్యాయదేవతే కళ్లు తెరిపిస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు వ్యాఖ్యానించారు. ఆదివారం రాత్రి రాజంపేటలోని తన కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు న్యాయదేవత చిత్రాలతో 'నిజం గెలవాలి – కళ్లు తెరిపిద్దాం' కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి కళ్లకు నల్ల గంతలు కట్టుకుని జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయదేవత సాక్షిగా కళ్లకు గంతలు కట్టుకున్న పాలకులకు న్యాయదేవతే కళ్లు తెరిపించేలా చేస్తుందని అన్నారు. న్యాయదేవత ఎప్పుడూ నిజాయితీ వైపు చూస్తుందని పేర్కొన్నారు. అవినీతితో కళ్లు మూసుకుపోయిన జగన్‌ను ప్రజలే చీకటిల్లోకి నెట్టుతారని ఎద్దేవా చేశారు. కళ్లు మూసుకుపోయిన పాలకులు వ్యవస్థలను మేమే చేసి చంద్రబాబును జైల్లోనే పెట్టాలనుకుంటే అది పొరపాటే అవుతుందన్నారు. ప్రజలు కళ్లు తెరిస్తే నిరంకుశ పాలనకు సంకెళ్లు వేయడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, శవనవాపల్లె సర్పంచ్ కోటయ్య, మండల పరిషత్ అధ్యక్షులు సతీష్ రాజు, భాస్కర్‌రెడ్డి, నాగేంద్ర, శ్రీనివాసులు, మృగరాజు, సూర్యనారాయణరాజు, తెలుగు మహిళ నాయకురాలు సుభద్ర, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చౌడేశ్వరి అమ్మవారి జాతర మహోత్సవం

అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు

చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న కౌన్సిలర్, వార్డు ఇన్‌చార్జి రమేష్ బాబు



బద్వేలు అర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని 7వ వార్డులో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆదివారం పలువురు భక్తులు అమ్మవారి జాతర కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తులు భక్తి, శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఆలయ ధర్మకర్త రొయ్యల క్రిష్ణ, వార్డు కౌన్సిలర్ గానుగపెంట సమత, వార్డు ఇన్‌చార్జి రమేష్‌బాబుతో పాటు కమిటి సభ్యులు, ప్రత్యేక ఏర్పాట్లతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పలువురు భక్తులు అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు. అనంతరం వార్డుకౌన్సిలర్, ఇన్‌చార్జి రమేష్‌బాబు, ధర్మకర్త వైరి క్రిష్ణలు మాట్లాడుతూ చౌడేశ్వరి దేవర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారన్నారు. అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

## పేదలకు చేయూత అభినందనీయం

మార్కెట్‌యార్డు డైరెక్టర్‌కు ఘన సన్మానం



బద్వేలు అర్బన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ పదవికాలం చేపట్టి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ఆదివారం గౌరిసాయి భార్ అండ్ రెస్టారెంట్ యజమాని బ్రహ్మదేవుని యర్రంరెడ్డి, పెద్దిమెన్స వేర్ పెద్ది సుధాకర్, వీఆర్‌ఓ ప్రసాద్, పెద్దన్న, సుబ్బారెడ్డి, వెంకటేష్, బాసికాల శ్రీనివాసులు, సుంకు రామక్రిష్ణ, పెద్ది హరీష్‌తో పాటు పలువురు శాలువా మరియు పూలమాలలతో వారిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడతూ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేకర్ నిరుపేదలకు చేయూత నివ్వడం సంతోషకరమన్నారు. కరోనా సమయంలో కుల, మతాలకు అతీతంగా ఎంతోమంది ప్రజలకు సహాయ సహకారాలు అందజేడం అభినందనీయమని భవిష్యత్తులో ఈయన మరిన్ని పదవులు అలకరించాలని వారు కోరారు. అనంతరం శ్రీనివాస ట్రేడర్స్ సుంకురామక్రిష్ణను యర్రంరెడ్డితో పాటు పలువురు శలువాత సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మానవత సేవలు అభినందనీయం

వేంపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త :



మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలు అభినందనీయమని మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా తెలిపారు. ఆదివారం వేంపల్లెలోని శ్రీచైతన్య హైస్కూల్‌లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మాసాంతర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎస్ఎఫ్ బాషా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎంతోమంది అనాథలు, అభాగ్యుల పట్ల బాధ్యతపరంగా వారికి అండగా నిలవడం ఆదర్శమన్నారు. మానవత ఆధ్వర్యంలో గుండె సంబంధిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించేందుకు సభ్యులందరు తీర్మానించినట్లు సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. గతంలో పేదలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, అధ్యక్షుడు బాలాజి, ఉపాధ్యక్షుడు ముత్యాలయ్య, డైరెక్టర్లు రంగయ్య, డాక్టర్ రాజారాం, కోశాధికారి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఆట పాట





కడప కార్పొరేషన్, అక్టోబరు 29, ప్రభాతవార్త:

కడప శిల్పారామంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. విస్సా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కడప శిల్పారామంలోని శిల్పకళా వేదికపై కడపకు చెందిన కిశోర్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు సినీ, భక్తి, పల్లె, జానపద నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమాన్ని శిల్పారామం అధికారి శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.